

నేటి నుంచి డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, సెప్టెంబరు 30: డీఎస్సీ-2024కి సంబంధించి మహబూబ్‌నగర్ జిల్లాలో 1:3కి ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఆన్‌లైన్‌లో ఉంచినట్లు డీఈవో రవీందర్ సోమవారం తెలిపారు. వారికి మంగళవారం నుంచి ఐదో తేదీ వరకు జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పరిశీలన ఉంటుందని, అన్ని ఒరిజనల్, జిరాక్స్ పత్రాలతో హాజరుకావాలని సూచించారు.



డీసీసీ సారథ్యంపై.. కన్ను

- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నాయకుల భారీ ఆశలు
- ఒక్కో జిల్లాలో ముగ్గురి నుంచి నలుగురు ఆశావహులు
- మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకుల ప్రసన్నంలో బిజీబిజీ
- అధ్యక్షుల ఎంపికపై టీపీసీసీ చీఫ్, ముఖ్య నాయకుల కసరత్తు
- సభ్యత్వ నమోదులో బీజేపీ దూకుడు

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): షెడ్యూల్ ప్రకారం మునిసిపాలిటీలు మినహా స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పటికే పూర్తి కావాలి. బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ, కులగణన నేపథ్యంలో ఇంకా అందుకు సంబంధించిన పనులు వేగిరం కావడం లేదు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో దాదాపుగా ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు సూచనలు అందుతున్నాయి. ఈ లోపు పార్టీ కేడర్ విస్తరించుకోవడం, సభ్యత్వ నమోదును పెంచుకోవడం కోసం అన్ని ప్రధాన పార్టీలు కసరత్తు ప్రారంభించాయి. బీఆర్ఎస్‌కు ఇప్పటికీ స్థానిక సంస్థల్లో కేడర్ బలంగానే ఉంది. కొందరు లీడర్లు పార్టీలు మారినా.. పదేళ్ల అధికారంలో ఉన్న పార్టీ కావడంతో కేడర్ పూర్తిగా వీక్ కాలేదు. గత పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సమానంగా సీట్లు సాధించిన భారతీయ జనతా పార్టీ.. ఇప్పుడు స్థానిక సంస్థల్లో సత్తా చాటాలని భావిస్తోంది. ఇప్పటికే పార్టీ కేడర్ మొత్తం సభ్యత్వ నమోదులో నిమగ్నమైంది. దూకుడు పెంచి, మిస్డ్‌కాల్ ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్థానిక సంస్థల్లో అధిక స్థానాలు గెలుచుకోవడం ద్వారా అధికార పార్టీకి తామే ప్రత్యామ్నాయం కావాలని బీజేపీ ముఖ్య నాయకులు భావిస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే.. పదేళ్ల అధికారానికి దూరంగా ఉండటంతో చాలా నియోజకవర్గాల్లో ఆ పార్టీ నాయకులు ఇతర పార్టీల్లోకి జంప్ అయ్యారు. కానీ ఇటీవల రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో ఘర్ వాపసీలో భాగంగా చాలా మంది తిరిగి వచ్చారు. ఇంకా వస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉండటం కాంగ్రెస్‌కు బలమే అయినప్పటికీ.. నిస్తేజంగా ఉన్న కేడర్‌ను ఉత్తేజం చేయడంతోపాటు, సీఎం సొంత జిల్లాలో ఎక్కువ స్థానాల్లో గెలుపొందాలనే ఆశ నాయకుల్లో ఉంది. అందుకు డీసీసీ కార్యవర్గం ఏర్పాటు, అధ్యక్షుడి ఎన్నిక కచ్చితంగా అవసరం. ఇటీవలే ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్‌ను టీపీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికున్న విషయం తెలిసిందే. తర్వాత మిగిలింది డీసీసీ సారథుల ఎన్నికనే. టీపీసీసీ కూడా ప్రస్తుతం డీసీసీ అధ్యక్షుల ఎన్నికపై కసరత్తు ప్రారంభించింది. అధ్యక్ష స్థానాల కోసం ఆశావహులు భారీగా ఉన్నారు. నామినేటెడ్ పదవుల్లో స్థానం దక్కని నాయకులంతా డీసీసీ అధ్యక్ష లేదా కీలక పదవులు దక్కించుకోవాలని ఆశపడుతున్నారు. ఒక్కో జిల్లాలో ముగ్గురి నుంచి నలుగురు ఆశావహులు అధ్యక్ష పదవులు ఆశిస్తుండటంతో ఎంపిక కత్తి మీద సాముగా మారే అవకాశం ఉంది.

ఈ జిల్లాల్లో మార్పు తథ్యం..

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జిల్లా అధ్యక్ష బాధ్యతలను ఎమ్మెల్యేలకు లేదా ఇతర ప్రజాప్రతినిధులకే కేటాయించింది. పార్టీ తరఫున మరో పవర్ సెంటర్ ఉండకూడదనే విధానంలో ఈ నిర్ణయం తీసుకుంది. లక్ష్మారెడ్డి, గువ్వల బాలరాజు, రాజేందర్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గట్టు యాదవ్ అలా ఉన్నవారే. అయితే కాంగ్రెస్ పార్టీలో ప్రభుత్వంతో సమానంగా పార్టీది కూడా కీలకపాత్ర ఉంటుంది. అందుకే ఇప్పటికే ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిని అధ్యక్షులుగా కొనసాగించే అవకాశం ఉండకపోవచ్చు. ప్రస్తుతం మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షుడిగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన రెండింటిపై ఫోకస్ చేయడం కష్టం కానున్న నేపథ్యంలో మార్పు అనివార్యం కానుంది. ఈ క్రమంలో సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రి, ఎన్‌పీ వెంకటేశ్, సంజీవ్ ముదిరాజ్, వినోద్‌కుమార్ అధ్యక్ష పీఠంపై కన్నేశారు. మైనారిటీల తరఫున సిరాజ్ ఖాద్రి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ద్వారా, ఎన్‌పీ వెంకటేశ్ ఒబేదుల్లా కొత్వాల్ ద్వారా, వినోద్‌కుమార్ తన సోదరుడు సంపత్‌కుమార్ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారు. మైనారిటీలకు ఛాన్స్ ఇస్తే కచ్చితంగా సిరాజ్ ఖాద్రికి అవకాశం దక్కనుంది. జిల్లాలో బలమైన సామాజికవర్గం తరఫున ఎన్‌పీ వెంకటేశ్, సంజీవ్ ముదిరాజ్ ఇద్దరూ ఉన్నారు. బీసీలకు అవకాశం ఇస్తే ఇద్దరిలో ఒకరిని పదవి వరిస్తుంది. ఇక ఎస్సీ నుంచి వినోద్‌కుమార్ ఉండనే ఉన్నారు. వీరందరూ నామినేటెడ్ పదవులను ఆశించినప్పటికీ.. అవి రాలేదు. నాగర్‌కర్నూల్ జిల్లాలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ బాధ్యతల్లో ఉండగా, ఇక్కడా మార్పు అనివార్యమే. సీఎం సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లి నుంచి కేవీఎన్ రెడ్డి, మంత్రి జూపల్లి ప్రధాన అనుచరులైన రాంచంద్రారెడ్డి, ప్రతాప్‌గౌడ్ పేర్లు వినిపిస్తున్నాయి. అలాగే అచ్చంపేట నుంచి శ్రీనివాస్‌రావు కూడా ఆశతో ఉన్నారు. నారాయణపేట జిల్లాలో ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న ప్రశాంత్‌రెడ్డిని కొనసాగించే అవకాశం ఉంది.


మహబూబ్‌నగర్‌లోని డీసీసీ కార్యాలయం

ఆ రెండు జిల్లాల్లో కత్తిమీద సాము

ఉమ్మడి పాలమూరులో మూడు జిల్లాలది ఒకెత్తు.. వనపర్తి, గద్వాల జిల్లాలది మరో ఎత్తు అన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ పరిస్థితి తయారైంది. అక్కడ నాయకుల మధ్య వర్గపోరు ప్రధాన కారణంగా చెప్పొచ్చు. వనపర్తి జిల్లాలో చిన్నారెడ్డి, మేఘారెడ్డి రెండు వర్గాలుగా ఉండగా.. ప్రస్తుత మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ ఎమ్మెల్యే సహకారంతో అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. చిన్నారెడ్డి వర్గం నుంచి మొగిలి సత్యారెడ్డి అధ్యక్ష పదవిని కోరుతున్నారు. వీరు కాకుండా మేఘారెడ్డి వర్గం ఒక ఎస్సీ నాయకుడి పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుత అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ కూడా తిరిగి తనను ఎన్నిక చేయాలని కోరుతున్నారు. ఆధిపత్య పోరులో ఏ వర్గానికి ప్రాధాన్యం లభిస్తుందో వేచిచూడాలి. ఇక జోగులాంబ గద్వాల జిల్లాలో కూడా ఆధిపత్య పోరు తీవ్రంగానే ఉంది. జడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత డీసీసీ అధ్యక్ష పదవి ఆశిస్తూ, ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పార్టీలో కొనసాగుతుండగా, వీరి మధ్య వైరం తీవ్ర స్థాయిలో ఉంది. ఆయన వర్గంలో ఉన్న డీసీసీ మాజీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డిని ఎమ్మెల్యే ప్రతిపాదిస్తున్నట్లు సమాచారం. వీరిద్దరి మధ్య ఆధిపత్య పోరుకు బదులు అలంపూర్ నియోజకవర్గం నుంచి తాను ప్రపోజ్ చేసిన వ్యక్తికి డీసీసీ పదవి ఇవ్వాలని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ కోరుతున్నారు. బీసీ వర్గానికి చెందిన ఆయన ప్రధాన అనుచరుడు షేక్షావలి ఆచారి లేదా ఎవరైనా మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి పదవి ఇప్పించాలని సంపత్ ప్రయత్నం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో చాలా బాధ్యతలు వీరికి అప్పగించే అవకాశం ఉండటంతో ఆశావహులు కూడా ఎక్కువగానే ఉన్నారు.


ఉప్పునుంతల మండలం పెనిమిళ్లలో నిరుపయోగంగా మారిన మహిళా సంఘం భవనం

- మహిళా సమాఖ్యలకు నిర్వహణ నిధులు ఇవ్వని ప్రభుత్వం
- సమావేశాలు నిర్వహించకుండానే ఉన్నతాధికారులకు నివేదికలు ఇస్తున్న సీసీలు, బుక్ కీపర్లు
- సమష్టి నిర్ణయాలకు చెల్లని కాలం
- రుణాల మంజూరులో చేతివాటం
- నాగర్‌కర్నూల్ జిల్లాలో 617 గ్రామ సంఘాలు..

నిధులు లేక..

అచ్చంపేట, సెప్టెంబరు 30: ఉమ్మడి రాష్ట్రంలో మహిళలను చైతన్య పరిచి, ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసిన మహిళా సంఘాల సమావేశాలు నేడు కనుమరుగయ్యాయి. రోజుకో రూపాయి చొప్పున పొదుపు చేస్తూ, ప్రపంచంలో గుర్తింపు పొందిన మహిళలు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న పథకాల గురించి తెలియని పరిస్థితి నెలకొంది. కొన్ని గ్రామాల్లో రాజకీయ నాయకులు చెప్పిందే తీర్మానాలుగా రాసి పంపుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. సమష్టి నిర్ణయాలకు బదులు బుక్ కీపర్లు, సీసీలు తమకు అనుకూలంగా ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు తీర్మానాలు చేసి ఉన్నతాధికారులకు పంపుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. నిర్వహణ ఖర్చులకు నిధులు లేకపోవడం వల్ల కూడా సమావేశాలు నిర్వహించడం లేదని తెలుస్తోంది.

రుణాలలో చేతివాటం

మహిళ సంఘాలకు బ్యాంక్ లింకేజీల నుంచి రుణాలు ఇప్పించడంలో సీసీలు, బుక్ కీపర్లు కీలకపాత్ర పోషిస్తారు. సంఘాల సమావేశాలు జరుగకపోయినా.. జరిగినట్లు తీర్మానాలు చేసి, బ్యాంక్ అధికారులకు చెబుతున్నారు. ఈ క్రమంలో రుణాలు మంజూరైన సంఘాల నుంచి రూ.2,000 నుంచి రూ.3,000 వరకు వారు తీసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రుణాలు ఇలా..

నాగర్‌కర్నూల్ జిల్లాలో 617 గ్రామ సంఘాలు ఉన్నాయి. అందులో 13,127 గ్రూపులు, 1,46,700 మంది సభ్యులు ఉన్నారు. మహిళలు పొదుపు చేసిన డబ్బులు బ్యాంకు లింకేజీ ద్వారా సంఘాలకు రుణాలుగా ఇస్తున్నారు. ఈ సంఘాలకు గత ఏడాది రూ.313 కోట్ల 20 లక్షల 24 వేలు రుణాలుగా ఇవ్వాలని టార్గెట్ ఉండగా, 5,875 గ్రూప్‌లకు రూ.365.95 కోట్లు ఇచ్చారు. ఈ ఏడాది 9,299 గ్రూప్‌లకు రూ.362.88 కోట్ల టార్గెట్‌కుగాను ఇప్పటి వరకు 1,944 గ్రూప్‌లకు రూ.165 కోట్లు మాత్రమే రుణాలు ఇచ్చినట్లు సంబంధిత జిల్లా అధికారులు చెబుతున్నారు.


అచ్చంపేటలోని మహిళా సమాఖ్య భవనంలో సమావేశమైన మహిళలు(ఫైల్)

సమావేశాలు లేవు..

గ్రామ సంఘాల్లో ఏవైనా సమస్యలు ఉత్పన్నం అయితే మండల సమాఖ్యలో చర్చించి, పరిష్కరిస్తారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు ఉపాధి కల్పించేందుకు చర్చించుకొని సంఘంలోని సభ్యుల్లో కొందరిని లబ్ధిదారులుగా ఎంపిక చేస్తారు. కానీ ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. చిన్న సంఘాలు, గ్రామ సంఘాల సమావేశాలు నిర్వహించకుండానే ఆయా గ్రామాల నాయకులు, సంఘాల బుక్ కీపర్లు తీర్మానాలు రాసి పంపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉండగా తమకు వేతనాలు మంజూరు చేయాలని సీసీలు, బుక్ కీపర్లు కోరుతున్నారు.

సమావేశాలు నిర్వహించడం లేదు



నేను నేతాజీ సంఘంలో ఉన్నా. విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు కుడుతున్నా. కానీ ఇంత వరకు డబ్బులు ఇవ్వడం లేదు. మొదటి విడతగా 1,857 జతల డ్రెస్సులు కుట్టాము. రెండో విడతగా 3,300 డ్రెస్సులు కుట్టాలని పని చేస్తున్నాం. పొదుపు సంఘాల వల్ల బాగుపడ్డాం. కానీ గ్రామ సంఘాల మీటింగ్‌లు పెట్టి చర్చించుకుంటే ఒకరి కష్టాలు మరొకరికి తెలుస్తాయి.

- నస్రీన్ బేగం, ఉప్పునుంతల

మా పల్లె అందాలు


అలుగు పారుతున్న సింగోటం శ్రీవారి సముద్రం


మొక్కజొన్న చేను


మంచాలకట్ట వద్ద కృష్ణానదిలో నీట మునిగిన గంగమ్మ గుడి


రోడ్డు పక్కన నిలిపిన ఎద్దుల బండి


గడ్డి తింటున్న ఎద్దు

పై ఫొటోలను చూస్తుంటే.. 'మా పల్లె అందాలు చూచుట కనువిందురో' అని ఓ కవి రాసిన పాటకు అద్దం పడుతున్నాయి. పచ్చని పొలాలు, నిండు కుండల్లా ఉన్న చెరువులు కనువిందు చేస్తున్నాయి. కొల్లాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో కనిపించిన ఈ దృశ్యాలను 'ఆంధ్రజ్యోతి' సోమవారం క్లిక్ మనిపించింది.

- కొల్లాపూర్

రూ.1.73 కోట్లు దుర్వినియోగం

- పోలేపల్లి గ్రామ పంచాయతీలో వెలుగు
- నిజమైన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపణ
- హరితహారంలో నాటని మొక్కలకు రూ.30 లక్షల బిల్లులు
- సీసీ కెమెరాల ఏర్పాటు పేరుతో రూ.16 లక్షల అవినీతి

జడ్చర్ల, సెప్టెంబరు 30: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రామ పంచాయతీలో రూ.1.73 కోట్ల నిధులు దుర్వినియోగం అయినట్లు అధికారుల విచారణలో తేలింది. జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు రికార్డుల టాంపరింగ్‌లకు పాల్పడుతున్నారంటూ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి చేసిన ఆరోపణ నిజమైంది. సర్పంచ్ చేతనరెడ్డి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యేకు బంధుత్వం ఉన్నా, అవినీతికి ఆస్కారం ఉండకూడదనే ఉద్దేశంతో విచారణ చేపట్టాలంటూ అనిరుధ్‌రెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు డీఎల్‌పీవో పండరీనాథ్ గత నెల 18న పోలేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీవో సరోజ, గ్రామ కార్యదర్శులు శివప్రసాద్, లక్ష్మీనారాయణ సమక్షంలో విచారణ చేపట్టారు. నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి సమర్పించారు. కాగా విచారణలో 2019-2024 ఆర్థిక సంవత్సరాల్లో గ్రామ పంచాయతీ, రాష్ట్ర ఆర్థిక సంఘం, కేంద్ర ఫైనాన్స్ కమిషన్, పీఎఫ్ఎంఎస్ నిధులు రూ.6,81,57,355, 2019-20 సంవత్సరంలో ఓపెనింగ్ బ్యాలన్స్ రూ.1,38,69,878 కలిపి మొత్తం రూ.8,20,27,233 లావాదేవీలను నిర్వహించారు. అందులో రూ.7,3,79,148 ఖర్చు చేశారు. 2019-20 నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు రూ.కోటి 73 లక్షలు దుర్వినియోగం జరిగినట్లు నివేదికలో పేర్కొనట్లు సమాచారం. దుర్వినియోగం అయిన మొత్తాన్ని సర్పంచ్ చేతనారెడ్డితో రికవరీ చేయాలని నివేదికలో పొందుపరిచినట్లు తెలిసింది.


రికార్డులను తనిఖీ చేస్తున్న డీఎల్‌పీవో, ఎంపీవో

దుర్వినియోగం అయిన నిధులు ఇలా..

గ్రామ సభ ఆమోదం, ఎలాంటి అనుమతులు, బిల్లులు లేకుండా నిధులు దుర్వినియోగం చేసినట్లు విచారణలో తేలింది. హరితహారం కార్యక్రమంలో మొక్కలు కొనుగోలు చేసి, నాటినట్లు చెప్పి రూ.30.66 లక్షలు దుర్వినియోగం చేశారని విచారణలో బయటపడింది. 30 రోజుల పల్లె ప్రగతి పనుల కోసం ఎక్స్‌కవేటర్ల వినియోగానికి రూ.25,4,000, కలెక్టర్ పరిపాలన అనుమతులు లేకుండా సీసీ రోడ్ల నిర్మించినట్లు రూ.16 లక్షలా 75 వేలు, ఆనిమల్ క్యాచింగ్ కోసం రూ.3,17,000, సివిల్ వర్క్స్, సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీతో పాటు ఇతర పనుల నిమిత్తం రూ.33 లక్షలా 77 వేలు వెచ్చించినట్లు గుర్తించారు. విచారణలో అందుకు సంబంధించిన ఎంబీ రికార్డులు లేవని గుర్తించారు. మిస్‌లీనియస్ ఖర్చు కింద రూ.16 లక్షలా 13 వేలు ఖర్చు చేశారు. ఒకరికి రూ.తొమ్మిది లక్షలా 70 వేలు, మరో వ్యక్తికి రూ.60 వేలు అడ్వాన్స్‌లు ఇచ్చినట్లుగా గుర్తించారు. ఈ మొత్తాన్ని ఇప్పటికీ సర్దుబాటు చేయకుండానే ఆ వ్యక్తుల వద్ద ఉన్నట్లు గుర్తించారు. జె.రామచంద్రారెడ్డి అనే వ్యక్తికి రూ.తొమ్మిది లక్షలా 24 వేలు డ్వాన్స్‌లు చెల్లించారు. ఆ మొత్తం అతడి నుంచి తిరిగి రాబట్టలేదు. పనులు కూడా చేయించినట్లుగా లేకపోవడంతో దుర్వినియోగం అయినట్లుగా తేల్చారు. ఈజీఎస్ పథకం, హరితహారం మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీళ్లు అందించినట్లుగా రూ.14 లక్షలా 75 వేలు వెచ్చించినట్లుగా గుర్తించారు. అందులో రూ.11 లక్షలా 25 వేలు జె.రామచంద్రారెడ్డికి, రూ.మూడు లక్షలా 50 వేలు నర్సిములుకు చెల్లించినట్లుగా తేలింది. గ్రామంలో నర్సరీ నిర్వహణకు రూ.మూడు లక్షలా 80 వేల రూపాయలు వెచ్చించినట్లుగా తేల్చారు.

బస్సులో గుండెపోటుతో ప్రయాణికుడి మృతి

జడ్చర్ల, సెప్టెంబరు 30 : బస్సులో ప్రయాణిస్తూ గుండెపోటుకు గురై ఓ ప్రయాణికుడు మృతి చెందిన సంఘటన 44వ నెంబరు జాతీయ రహదారిపై చోటుచేసుకున్నది. మృతుడి వద్ద ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం గుడిమల్కాపూర్ గ్రామానికి చెందిన కుక్కలి ఆంజనేయులు(45)గా గుర్తించారు. కుక్కలి ఆంజనేయులు కర్ణాటక రాష్ట్రానికి చెందిన బస్సులో హైదరాబాద్ నుంచి మహబూబ్‌నగర్‌కు బయలుదేరాడు. జడ్చర్ల మండలం గొల్లపల్లి సమీపంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో బస్సులో ప్రయాణిస్తూ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. తోటి ప్రయాణికులు గుండెపోటుకు గురయ్యాడని గుర్తించి సీపీఆర్ చేస్తూనే, బస్సును జడ్చర్లలోని ఏరియా ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకువచ్చారు. కాగా ఆసుపత్రిలో వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని వెల్లడించారు. గుండెపోటుకు గురైన ఆంజనేయులును బతికించేందుకు బస్సు డ్రైవర్, కండక్టర్‌తో పాటు తోటి ప్రయాణికులు కృషి చేసినా, ఫలితం లేకపోవడంతో వారంతా విచారం వ్యక్తంచేశారు. సమాచారం అందుకున్న మృతుడి కుటుంబ సభ్యులు జడ్చర్లకు వచ్చి మృతదేహాన్ని తీసుకెళ్లారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

అలంపూర్ చౌరస్తా, సెప్టెంబరు 30: జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలంలోని పుల్లూరు శివారులో గుర్తు తెలియని పురుషుడి మృతదేహం లభించినట్లు ఎస్ఐ పుట్టమహేష్ సోమవారం తెలిపారు. జాతీయ రహదారి పక్కన ఓ వ్యవసాయ పొలంలో మృతదేహాన్ని గుర్తించామని పేర్కొన్నారు. వయసు 35 ఉండొచ్చని, నలుపురంగు ప్యాంటు, నీలిరంగు చొక్క ధరించి ఉన్నాడని తెలిపారు. పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో శవం ఉందని, నెలరోజుల క్రితం మరణించి ఉండొచ్చని ఎస్ఐ తెలిపారు. ఆచూకీ తెలిసినవారు ఉండవల్లి పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

మెనూ బోర్డు ఏర్పాటు చేయాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్
- పేట గురుకుల పాఠశాలలో రాత్రి బస

నారాయణపేట, సెప్టెంబరు 30 : మెనూ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నారాయణపేట ఎస్సీ గురుకుల పాఠశాలలో సోమవారం రాత్రి కలెక్టర్ బస చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అందుతున్న భోజన వసతులను పరిశీలించారు. వంట సామగ్రి, సరకుల రిజిస్టర్‌ను పరిశీలించి, మెనూ అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో ఏం అవుతారని విద్యార్థినులను కలెక్టర్ ప్రశ్నించగా, ఐపీఎస్, డాక్టర్, ఇంజనీర్ అవుతామని చెప్పడంతో కలెక్టర్ ఎవరూ కారా? అని ప్రశ్నిస్తూ.. ఈ జిల్లా నుంచి ఇద్దరు కలెక్టర్లు ఉన్నారని విద్యార్థులకు తెలిపారు. తొమ్మిదవ తరగతిలో విద్యార్థులు పాడిన పాటలు విని అభినందించారు. అలాగే కస్తూర్బాను పరిశీలించి బోరు అవసరమని కోరగా సానుకూలంగా స్పందించారు. అనంతరం గురుకులకు చేరుకొని విద్యార్థినులతో కలిసి భోజనం చేసి, అక్కడే నిద్రించారు.


విద్యార్థినులతో కలిసి రాత్రి భోజనం చేస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

యువతలో సృజనాత్మకతను వెలికితీయాలి

నారాయణపేట టౌన్ : యువతలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం జిల్లా స్థాయి యువజనోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా కళాకారుల ప్రదర్శనను తిలకించిన కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారికి రాష్ట్ర స్థాయికి, అక్కడ ప్రతిభ కనబర్చిన వారికి జాతీయ స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. కాగా కోస్గి మండలం ముశ్రీఫా జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన కళాకారులు జానపద గ్రూప్ సాంగ్ విభాగంలో మొదటి స్థానంలో నిలవగా, సోలో సాంగ్ విభాగంలో స్ఫూర్తి డిగ్రీ కాలేజీ విద్యార్థి దత్తు మొదటి స్థానంలో నిలిచారు. అదే విధంగా సైన్స్ మేళాలో దామరగిద్ద జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. డీఈవో అబ్దుల్‌ఘనీ, డీవైఎస్‌వో వెంకటేష్, జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాష్, పీఆర్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జనార్దన్‌రెడ్డి, పల్లె వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.30,10.00	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,9.15,10.30, 9.45,12.15,12.25,12.30 ,12.45,1.00,3.30,3.45, 3.45,4.00,4.15,6.45,7.00, 7.05,7.15,7.30,10.00, 10.05,10.25,10.30,10.45	బిఎస్ఎమ్ - మదీనగూడ 8.00,8.20,8.40,10.45,11.15, 11.35,11.55,12.15,2.20, 2.50,3.10,3.30,3.50,5.55, 6.25,6.45,7.05,7.25,9.30,10.00, 10.20,10.30,10.40,11.00	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00, 4.20,7.10,7.50,10.00,10.40,11.20
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 8.15,8.20,8.30,8.45,9.30, 10.00,11.35,11.55,12.10,	నెక్సస్ సత్య - కవాడిగూడ 8.40,9.00,9.40,11.15,12.15, 12.40,2.20,2.50,3.50,5.55,6.25, 7.00,7.25,9.30,10.00,10.30,	సినిపోలిస్ - బాలానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00, 4.20,7.10,7.50,10.00,10.40,11.20
		సినిపోలిస్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00, 4.20,7.10,7.50,10.00,10.40,11.20

హిందీ వర్షన్

MASS JATHARA



వరంగల్	అన్నపూర్ణ - హుజూరాబాద్	శ్రీనివాస - చౌటుప్పల్
రాధిక ఎ/సి - వరంగల్	అన్నపూర్ణ 70 - జమ్మికుంట	అచ్చిరెడ్డి 70 - హాలియా
జెమిని కాంప్లెక్స్ - వరంగల్	శివరామకృష్ణ - వేములవాడ	వెంకటేశ్వర - తిరుమలగిరి
ఎస్‌ఆర్ ఎ/సి - వరంగల్	VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్	సుజన 70 - చిట్యాల
అమృత 70 - హన్మకొండ	శ్రీనివాస - చొప్పదండి	వెంకటేశ్వర - వలిగొండ
ASIAN శ్రీదేవి - హన్మకొండ	రాజశ్రీ సినిమా - రాయకల్	లక్ష్మి - యాదగిరిగుట్ట
SVC సూర్య క.మం. - మహబూబాబాద్	**నిజామాబాద్**	లక్ష్మి 70ఎంఎం - మాల్
SVC దేవి 70 - జనగాం	లలిత మహల్ - నిజామాబాద్	వెంకటరమణ - నేరేడుచర్ల
భవాని 70 - కాజీపేట్	SVC విజయ - నిజామాబాద్	MRR సాయిరాం - పోచంపల్లి
జయశ్రీ - నర్సంపేట్	గీత - నిజామాబాద్	సత్యనారాయణ - చండూర్
ఊర్వశి - భూపాలపల్లి	PVR వేణు - నిజామాబాద్	పద్మావతి పి.పా - దామరచర్ల
ASIAN రామకృష్ణ - తొర్రూర్	PVR సినిమాస్ - ఆర్మూర్	తారా సినిమా - మోత్కూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ	వి.శాంతి - కామారెడ్డి	**ఆదిలాబాద్**
తిరుమల ఎ/సి - ములుగు	వెంకటేశ్వర - బోధన్	ASIAN నటరాజ్-ఆదిలాబాద్
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల	మహేశ్వరి - బాన్సువాడ	SVC జెమిని - మంచిర్యాల
సూర్య క.మం. - నెక్కొండ	బృందావన్ - ఆర్మూర్	ASIAN శ్రీనివాస - మంచిర్యాల
తిరుమల 70 - పాలకుర్తి	పరమేశ్వర - బిచుకుంద	తిరుమల - నిర్మల్
నారాయణ 70 - హసన్‌పర్తి	సుదర్శన్ - భీంగల్	బాలాజీ - బెల్లంపల్లి
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్	వెంకటేశ్వర - పిట్లం	మహానంది - లక్సెట్టిపేట
మోహన్ ఎ/సి - కె.సముద్రం	లక్ష్మి 70 - ఎల్లారెడ్డి	రాఘవేంద్ర - జెన్నారం
జయ డీలక్స్ - పరకాల	వెంకటేశ్వర - దర్పల్లి	శ్రీనివాస్ - చెన్నూర్
భారతీయ - వర్ధన్నపేట్	రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట్	పిక్చర్‌హౌస్ - అసిఫాబాద్
శారద క.మం - కమలాపూర్	**మహబూబ్‌నగర్**	**మెదక్**
వెంకటేశ్వర - ఏటూరినగరం	AD తిరుమల - మహబూబ్‌నగర్	సినీమ్యాక్స్ 70 - మెదక్
ఖమ్మం	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	ASIAN బాలాజీ - సిద్దిపేట
SVC శ్రీతిరుమల - ఖమ్మం	SVC రామకృష్ణ - షాద్‌నగర్	వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట
వినోదా ఎ/సి - ఖమ్మం	శ్రీనివాస 70 - వనపర్తి	సితార 70 - సంగారెడ్డి
SVC పూర్ణ - కొత్తగూడెం	SVC మల్టీప్లెక్స్ - గద్వాల్	రుక్మిణి - సంగారెడ్డి
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	మనోహర్ - నారాయణపేట్	మహేశ్వరి - సదాశివపేట్
సాయిబాలాజీ - సత్తుపల్లి	శ్రీనివాస 70 - జడ్చర్ల	జ్యోతి - సదాశివపేట్
వెంకటేశ్వర - పాల్వంచ	శ్రీసాయిరాం - అచ్చంపేట్	మహేశ్వరి - జహీరాబాద్
సత్యభాస్కర్ - మణుగూరు	రవి 70 - నాగర్‌కర్నూలు	సంతోష్ ఎ/సి - గజ్వేల్
కళాంజలి - ఇల్లందు	పరమేశ్వరి - కొత్తకోట	సాయి డీలక్స్ - నర్సాపూర్
లక్ష్మీశ్రీనివాస 70 - మధిర	పార్థసారథి - కల్వకుర్తి	వెంకటేశ్వర - నారాయణఖేడ్
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట	శివసాయి ఎ/సి - ఐజా	వెంకటేశ్వర - తూప్రాన్
రఘు పి.పా - చెర్ల	వెంకటరామ - మక్తల్	శ్రీనివాస ఎ/సి - దుబ్బాక
వాసవి 70 - వైరా	వెంకటేశ్వర - పెబ్బేరు	**రంగారెడ్డి**
బాలాజీ - దమ్మపేట్	వెంకటేశ్వర - కొల్లాపూర్	SVC తిరుమల - తాండూరు
శ్రీదుర్గ 70 - బోనకల్	రాఘవేంద్ర - దేవరకద్ర	సినీమ్యాక్స్ - వికారాబాద్
వెంకటరమణ - తల్లాడ	SVC వెంకటేశ్వర - ఆమనగల్	శ్రీ భవాని - పరిగి
లక్ష్మీనరసింహ - ఎన్కూర్	శ్రీనివాస - కడ్తాల్	వెంకటేశ్వర - చేవెళ్ళ
లక్ష్మి సినీప్లెక్స్ - కల్లూరు	వనయాంబ - ముక్తిపాడ్	సాయిబాబా 70 - శంకర్‌పల్లి
సాయిబాలాజీ - నేలకొండపల్లి	**నల్గొండ**	**రాయచూర్**
కరీంనగర్	SVC నటరాజ్ - నల్గొండ	పద్మనాభ - రాయచూర్
మమత - కరీంనగర్	రాఘవ - మిర్యాలగూడ	పూర్ణిమ - రాయచూర్
సాయికృష్ణ - కరీంనగర్	వెంకటేశ్వర - మిర్యాలగూడ	మీరజ్ సినిమాస్ - రాయచూర్
SVC ప్రతిమ - కరీంనగర్	విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ	చంద్రహాస్ - గంగావతి
శ్రీనివాస - కరీంనగర్	ASIAN శ్రీనివాస - కోదాడ	కుడలి సంగమేశ్వర - సింధనూర్
శ్రీనివాస - గోదావరిఖని	GHR కాంప్లెక్స్ - కోదాడ	శివ 70 ఎ/సి - కొప్పల్
బాలాజీ - జగిత్యాల	విష్ణురాం సినిమాస్ - కోదాడ	లక్ష్మి 70ఎంఎం - కర్టగి
విమల్ ఎ/సి - సిరిసిల్ల	సత్య ఎ/సి - సూర్యాపేట	లక్ష్మి పి.పా - దేశాయిక్యాంప్
సంగీత ఎ/సి - పెద్దపల్లి	ASIAN తిరుమల - సూర్యాపేట	భరత్ ఎ/సి - దేవదుర్గ్
లక్ష్మి ఎ/సి - కోరుట్ల	వసుంధర - భువనగిరి	విజయ్ ఎ/సి - మస్కి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్	వెంకటేశ్వర - నకిరేకల్	S.A టాకీస్ - పొట్నల్
SR శ్రీనివాస - మంతని	సాయిబాబా - హుజూర్‌నగర్	మారుతి ఎ/సి - కుస్టగి
లక్ష్మి 70ఎంఎం - మెట్‌పల్లి	మనోజ్ - దేవరకొండ	అపర్ణ 70 - మాన్వి
		ఎంపైర్ థియేటర్ - లింగ్‌సూర్
		నంది 70 - కనకగిరి

డీఆర్‌డీవోకు ఏపీఎం సరెండర్

కోయిలకొండ, సెప్టెంబరు 30 : మండలంలోని ఐకేపీ ఏపీఎం విజయకుమారిని డీఆర్‌డీవోకు సరెండర్ చేస్తూ ఎంపీడీవో కాళప్ప ఆదేశాలు జారీ చేశారు. మండలంలో మహిళా శక్తి రుణాలతో పాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆమె పాల్గొనకపోవడం, నివేదికలు సకాలంలో అందించడం లేదన్న కారణంతో డీఆర్‌డీవోకు అటాచ్ చేసినట్లు ఆయన జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొన్నారు. సమావేశాలకు హాజరుకాకపోయినా, సకాలంలో నివేదికలు ఇవ్వకపోయిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి హాజరుకాని అధికారుల నివేదికను కలెక్టర్‌కు పంపనున్నట్లు వెల్లడించారు.

అక్టోబర్ 3న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట

SRI VIJAYA FILMS

BLOCKBUSTER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (175/- 110/- 55/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి (150/- 100/- 50/-) 11.15,2.30,6.15,9.30	పుష్ప - కాటెదాన్ 2.00,9.00
వెంకటేశ్వర పద్మావతి - కాచిగూడ (150-100/-50/-) 3.00pm	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ (150/- 100/-) 11.15,6.15	భుజంగ 70 - జీడిమెట్ల (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 - శంషాబాద్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00
తాక్లూరి 70 - ఇసిఐఎల్ (150/- 75/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మి క.మం - అల్వాల్ (150/- 100/- 70/-) 11.00,2.00,6.00,9.00
పిక్చర్స్ ప్యాలెస్ - బైరంభాగ్ (235/- 175/- 150/- 50/-) 2.45pm	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.20,10.25 తమిళ్: 1.15,7.10	బిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,11.15,3.00,6.45,10.30 తమిళ్: 7.05pm	సినిపోలిస్ - బాలానగర్ 10.10,12.30,7.30,11.00
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 9.25,12.50,3.00,7.10,10.25 తమిళ్: 3.50pm	నెక్సస్ సత్య - కవాడిగూడ 10.40,11.15,3.00,6.45,10.30	సినిపోలిస్ - చందానగర్ 10.00,12.30,7.30,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.50,1.20,3.30,7.10,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,2.30,3.40,6.15,10.00	సినీటౌన్ - మియాపూర్ 9.50,1.10,7.30,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,12.10,3.50,7.30,11.10 తమిళ్: 7.20pm	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,4.40,11.20 తమిళ్: 7.05pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.50,1.10,7.30,11.00
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	

GLOBAL CINEMAS RELEASE

ఈనెల 3న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	బిఎస్ఎమ్ - మదీనగూడ	సినిపోలిస్ - బాలానగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్సస్ సత్య - కవాడిగూడ	సినిపోలిస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీకళ - మూసాపేట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఐమాక్స్ - ట్యాంక్‌బండ్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - అత్తాపూర్	

BGM STUDIO RELEASE

అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739

దసరాకు ప్రత్యేక బస్సులు

మహబూబ్‌నగర్ టౌన్, సెప్టెంబరు 30 : దసరా పండుగ పురస్కరించుకొని వివిధ ప్రాంతాలకు ప్రయాణికుల సౌకర్యార్థం ఉమ్మడి జిల్లాలోని పది డిపోల ద్వారా మంగళవారం నుంచి 11వ తేదీ వరకు 649 ప్రత్యేక బస్సులను నడుపనున్నట్లు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ విశ్రీదేవి ప్రకటనలో తెలిపారు. అచ్చంపేట, తెలకపల్లి, డిండి గద్వాల్, ఆయిజ, కల్వకుర్తి, ఆమన్‌గల్, కొల్లాపూర్, కోస్గి, మహబూబ్‌నగర్, జడ్చర్ల, నాగర్‌కర్నూల్, బిజినేపల్లి నారాయణపేట, మద్దూర్, మరికల్, మక్తల్, షాద్‌నగర్, వనపర్తి, ఘనపూర్, పెబ్బేర్, కొత్తకోట తదితర ప్రాంతాలకు ఆయా డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు తెలిపారు. డిపోల నుంచి హైదరాబాద్‌కు నడిచే బస్సులు అచ్చంపేట నుంచి 105, గద్వాల నుంచి 89, కల్వకుర్తి నుంచి 67, కొల్లాపూర్ నుంచి 58, మహబూబ్‌నగర్ నుంచి 69, నాగర్‌కర్నూల్ నుంచి 53, నారాయణపేట నుంచి 54, షాద్‌నగర్ నుంచి 59, వనపర్తి నుంచి 95 బస్సుల నడపనున్నట్లు తెలిపారు. ప్రత్యేక బస్సులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అక్టోబర్, నవంబరు మాసంలో అధిక పెళ్లి ముహూర్తాలు, ఇతర శుభకార్యాలను దృష్టిలో ఉంచుకొని బస్సులను అద్దె ప్రతిపాదికన 10 శాతం రాయితీతో, డిపాజిట్ లేకుండా అందిస్తున్నామని తెలిపారు. అవసరం ఉన్న వారు బస్సులను బుక్ చేసుకోవాలని, వివరాలకు ఆయా డిపో మేనేజర్లను సంప్రదించాలని కోరారు.

సెమీస్‌కు చేరిన మహబూబ్‌నగర్

-90 పరుగులతో మెదక్‌పై గెలుపు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 30: హెచ్ సీఏ అండర్-19 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జట్టు సెమీస్‌కు చేరింది. సోమవారం వరంగల్ స్పోర్ట్స్ బాక్స్ స్టేడియంలో మహబూబ్‌నగర్, మెదక్ జట్లు తలబడ్డాయి. 90 పరుగుల తేడాతో మెదక్‌పై ఘన విజయం సాధించి మహబూ బ్‌నగర్ జట్టు సెమీస్‌కు చేరింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన మహబూబ్‌నగర్ జట్టు 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసింది. జట్టులో అబ్దుల్ రాఫె 102 బంతుల్లో ఆరు ఫోర్లతో (54 పరుగులు), అభిలాష్ 104 బంతుల్లో ఆరు ఫోర్లు, 2 సిక్స్‌లతో (66 పరుగులు), షాదాబ్ అహ్మద్ 44 బంతుల్లో ఏడు ఫోర్లు, సిక్స్‌తో (53 పరుగులు) చేసి నాటౌట్‌గా నిలిచాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన మెదక్ జట్టు 32.1 ఓవర్లలో 127 పరుగులకు కుప్పకూలింది. జట్టులో రాహుల్‌నాయక్ 36 పరుగులు సాధించాడు. జిల్లా బౌలర్లలో షాదాబ్‌అహ్మద్ నాలుగు, ముఖీత్ రెండు, అంకిత్‌రాయ్ రెండు వికెట్లు తీసి జిల్లా జట్టు విజయానికి కృషి చేశారు. ఆల్‌రౌండర్ షాదాబ్‌అహ్మద్ బ్యాటింగ్‌లో 53 పరుగులు, బౌలింగ్‌లో నాలుగు వికెట్లు తీసి జట్టు విజయానికి కీలకపాత్ర పోషించాడు.

చోరీలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్ట్

జడ్చర్ల, సెప్టెంబరు 30 : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో వేర్వేరు ప్రాంతాలలో జరిగిన మూడు చోరీ కేసులలో ఇద్దరు నిందితులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ ఆదిరెడ్డి తెలిపారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలను వెల్లడించారు. పట్టణంలోని భవానీనగర్‌లో వడ్ల గోపి ఇంట్లో జూలై 30న, ఇంపీరియల్ గార్డెన్స్ సమీపంలో నరేంద్ర సాగర్ ఇంట్లో ఆగస్టు 19న, అలాగే క్లబ్‌రోడ్డులో హసన్‌అలీఖాన్ ఇంట్లో సెప్టెంబరు 14న చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. పట్టణంలోని ఎర్రగుట్ట ప్రాంతానికి చెందిన చిట్యాలరవి, వెంకటేశ్వరకాలనీకి చెందిన లింగాల మహేష్‌లు చోరీకి పాల్పడ్డారని విచారణలో తేలిందని చెప్పారు. వీరి వద్ద మూడు తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్ఐ శివానందం, కానిస్టేబుళ్లు ఉన్నారు.

పట్టపగలే నాలుగు ఇళ్లలో చోరీ

కేటీదొడ్డి, సెప్టె ంబర్ 30: పట్టప గలే నాలుగు ఇళ్లలో చోరీ జరిగిన ఘటన జోగుళాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మం డలంలోని యర్స న్‌దొడ్డి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామ స్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో మధ్యా హ్నం అందరూ పొలాలకు వెళ్లిన సమయంలో నాలుగు ఇళ్ల తాళాలు పగులకొట్టి బంగారు ఆభరణాలను, కొంత నగదును దోచుకెళ్లారు. సాయంత్రం పొలం పనులు ముగించుకొని తమ ఇళ్లకు చేరుకున్న బాధి తులు ఇళ్ల తాళాలు పగులకొట్టి ఉండడం గమనించారు. శ్రీదే వి, పద్మమ్మ, లక్ష్మి, రాజులకు చెందిన ఇళ్లల్లో మొత్తం రూ.1.60 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలను, నగదు ను దోచుకెళ్లినట్లు బాధితులు గుర్తించారు. విషయం తెలుసు కున్న ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించి, క్లూస్ టీం ద్వారా వేలి ముద్రలు సేకరించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

భూత్పూర్‌లో నగదు అపహరణ

భూత్పూర్, సెప్టెంబరు 30: మునిసిపాలిటీ కేంద్రంలోని చౌరస్తాలో ఓ దుకాణంలో దుకాణం తాళాలను విరగొట్టి రూ. 20వేల నగదును ఎత్తుకెళ్లారు. బాధితుడి కథనం ప్రకారం వివరాలు ఇలా.. అన్నపూర్ణ ఏజెన్సీ ఫర్టిలైజర్ దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు తాళం విరగొట్టి కౌంటర్‌లో ఉన్న నగదును ఎత్తుకెళ్లాడు. సోమవారం ఉదయం షాపును తెరిచి చూడగా చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. యజమాని నగేష్ పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు పరిశీలించారు.

గద్వాలలో కిరాణ దుకాణంలో చోరీ..

గద్వాల క్రైం, సెప్టెంబరు 30: జిల్లా కేంద్రంలోని రాఘవేంద్రకాలనీలో ఉన్న కిరాణ దుకాణంలో సోమవారం తెల్లవారుజామున చోరీ జరిగి రూ. 24వేలు దొంగలు ఎత్తికెళ్లినట్లు పట్టణ ఎస్ఐ కల్యాణ్‌కుమార్ తెలిపారు. ఆదివారం రాత్రి దుకాణాన్ని మూసివేసి సోమవారం ఉదయం తెరువగా షాపు వెనుక భాగంలో ఉన్న పై కప్పును తొలగించి రూ. నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

డీఎస్సీలో మెరిసిన అభ్యర్థులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, సెప్టెంబరు 30: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సోమవారం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో తమ ప్రతిభను చాటారు. పలువురు టాప్ పది ర్యాంకుల్లో నిలిచారు. ఈ సందర్భంగా వారికి ఉద్యోగం ఖాయం కావడంతో ఆనందంలో మునిగారు.


గోపాల్


అశోక్‌కుమార్, మహబూబ్‌నగర్

డీఎస్సీ పరీక్ష ఫలితాల్లో పాలమూరు విద్యార్థులు పలువురు ప్రతిభ కనబరిచారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఎం. అశోక్‌కుమార్ సమగ్ర శిక్ష విద్యాశాఖ కార్యాలయంలో కాంట్రాక్టు ఉద్యోగిగా పని చేస్తూ స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్) విభాగంలో జిల్లాలో మొదటి ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో తొమ్మిదో ర్యాంకు సాధించారు. అదేవిధంగా గోపాల్ గణిత విభాగంలో మొదటి ర్యాంకు సాధించారు. జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ పాఠ శాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ 84.37 మార్కులు తెచ్చుకున్నారు.


రఘురామేశ్వర్‌రెడ్డి

నారాయణపేట రూరల్: మండలంలోని అప్పిరెడ్డిపల్లికి చెందిన గవినోళ్ల రఘురామేశ్వర్‌రెడ్డి జిల్లా మొదటి ర్యాంకును సాధించాడు. ప్రైవేట్ బ్యాంకులో ఎస్‌ఓగా పనిచేస్తూ డీఎస్సీ ఫలితాల్లో 71.47 శాతం మార్కులతో ఎస్ఏ (గణితం) ఉద్యోగం సాధించాడు.


శ్రీనివాసులు

అయిజ: భాషా పండిట్ హిందీలో గద్వాల జిల్లా స్థాయిలో అయిజ మండలంలోని కుట్కనూర్ చెందిన కే.శ్రీనివాసులుకు మొదటి ర్యాంకు లభించింది. 66.53 మార్కులు వచ్చినట్లు తెలిపారు.


మధుగం రాము

పెంట్లవెలి: నాగర్‌కర్నూల్ జిల్లాలో 73.04 మార్కు లు సాధించి రెండవ ర్యాంకర్‌గా మల్లేశ్వరం చెందిన మధుగంరాము ఎస్జీటీలో ఉద్యోగం సాధించాడు.


స్వప్న, ఊట్కూర్


ప్రదీప్‌కుమార్, ఊట్కూర్


జి. పియాంక, ఊట్కూర్

ఊట్కూర్: నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలోని కొల్లూర్ చెందిన స్వప్న స్కూల్ అసిస్టెంట్ గణితం విభాగంలో జిల్లా స్థాయి మొదటి ర్యాంక్, ఎడవెల్లికి చెందిన ప్రియాంక ఎస్జీటీలో మొదటి ర్యాంక్‌ను సాధించింది. ఊట్కూర్‌కు చెందిన ప్రదీప్‌కుమార్ తెలుగు పండిట్ విభాగంలో రెండో ర్యాంక్ సాధించారు.

వీపనగండ్ల: వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలంలోని కల్వరాల చెందిన ముగ్గురు అభ్యర్థులు డీఎస్సీలో ర్యాంకులు సాధించారు. స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్‌లో రవికుమార్ జిల్లా మొదటి ర్యాంకు, ఎస్జీటీలో భాగ్యలక్ష్మి 12వ ర్యాంకు, సుష్మిత 14వ ర్యాంకు సాధించారు.


ఇమ్రాన్

మానవపాడు: జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని అమరవాయి చెందిన ఖబుల సాబ్ స్కూల్ అసిస్టెంట్ తెలుగు పండిట్ జిల్లా మొదటి ర్యాంకు సాధించాడు. మండల కేంద్రానికి చెందిన షేక్ ఇమ్రాన్ హిందీలో జిల్లా రెండో ర్యాంకు సాధించారు.


ఖబుల సాబ్,

ధరూరు : జోగుళాంబ గద్వాల జిల్లా ధరూరు మండలం మారబీడు చెందిన ఏ. నరేష్ డీఎస్సీ (పీఈటీ) సబ్జెక్టులో 70 మార్కులు సాధించి జిల్లాస్థాయిలో రెండవ ర్యాంకు సాధించాడు.


డి.పృథ్వీరాజ్

మల్దకల్: జోగుళాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని నీలిపల్లికి చెందిన తిమ్మప్ప కుమారుడు డి.పృథ్వీరాజ్ జిల్లా స్థాయిలో మూడో ర్యాంకు సాధించాడు.

నడిగడ్డ యువత మత్తుకు బానిసకావొద్దు

- ఎన్‌హెచ్‌పీఎస్ జిల్లా చైర్మన్ రంజిత్‌కుమార్

- దీక్షకు సంఘీభావం ప్రకటించిన పార్టీలు

గద్వాల టౌన్, సెప్టెంబరు 30 : ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల కోసం నడిగడ్డలో విచ్చలవిడిగా సాగుతున్న నిషేధిత మత్తు పదార్థాల విక్రయంపై అధికారులు ఉక్కుపాదం మోపాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని పాత బస్టాండ్ సర్కిల్‌లో ఒక రోజు నిరాహారదీక్ష చేపట్టారు. దీక్షలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రలోభాలకు లొంగి మత్తుకు బానిసలు కావద్దని యువతను కోరారు. నడిగడ్డలో నిషేధిత, డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల వ్యాపారం జోరుగా సాగేందుకు పరో క్షంగా వారికి రాజకీయ అండదండలు లభిస్తుండటం ఆందోళనకరమన్నారు. ఈ విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఉక్కుపాదంతో అణచివేసే బాధ్యత అధికారులదేనన్నారు. గంజాయి మత్తులోనే ఇటీవల మహిళలపై దాడులు, లైం గిక వేధింపులు, అత్యాచారాలు జరుగుతుండటం వెలుగు చూస్తున్నా పాలకుల్లో స్పందన లేకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు. మత్తు పదార్థాలకు బాని సలయ్యే యువత విచక్షణ కోల్పోయి అఘాయిత్యాలకు పాల్పడే అవకాశం ఉంటు ందని, తల్లిదండ్రులు తమ పిల్లలపై నిఘా ఉంచి వారిని కట్టడి చేయాలన్నారు. త్వరలోనే తమ పోరాట సమితి ఆధ్వర్యంలో తగిన కార్యచరణ సిద్ధంచేసి నిషే ధిత మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. దీక్షకు సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట్రా ములు, వీహెచ్‌పీ ఎర్ర జనార్దన్, బీఆర్ఎస్ సునంద్, మహ్మద్ రఫీ సంఘీభావం ప్రకటించారు. బుచ్చిబాబు, లవన్న, రంగస్వామి, వెంకట్రాములు, గౌని శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, ఇంతియాజ్, గోపాల్, గోవిందు పాల్గొన్నారు.


దీక్షలో కూర్చున్న రంజిత్‌కుమార్, నాయకులు

హత్యాయత్నం కేసులో నిందితుడికి జైలు శిక్ష

పాన్‌గల్, సెప్టెంబరు 30 : హత్యాయత్నం కేసులో వ్యక్తికి జైలు శిక్షణ పడినట్లు ఎస్ఐ శ్రీనివాసులు సోమవారం తెలి పారు. వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలంలోని కేతేపల్లికి చెం దిన చెందిన గాలిగళ్ల మునిస్వామి తన ఇంటి వద్ద బాత్రూం గుంత గురించి శేఖర్ గొడవపడ్డాడు. పాత కక్షలు మనసులో పెట్టుకొని తన ఇంట్లో ఉన్న గొడ్డలి తీసుకుని వచ్చి ముని స్వామి భార్య మైబుసమ్మ తలపై కొట్టగా తీవ్ర గాయమైంది. అడ్డుగా వెళ్లిన మునిస్వామిని కూడా కొట్టడంతో ఫిబ్రవరి ఒకటో తేదీన పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ ఐ వేణు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. సోమ వారం సీనియర్ సివిల్ కోర్టు వనపర్తిలో 12 మంది సాక్షు లను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీందర్, కానిస్టేబుల్ స్వామి జడ్జి ఎదుట ప్రవేశపెట్టగా సీనియర్ సివిల్ జడ్జి రజ ని నేరం రుజువు కావడంతో శేఖర్‌కు నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించడం జరిగిందన్నారు.

మహిళపై లైంగిక దాడి కేసు నమోదు

గద్వాల, సెప్టెంబరు 30: మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన వివాహిత మహిళపై లైంగిక దాడి జరిగింది. బాదిత మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. బాదిత మహిళ 26వ తేదిన సాయంత్రం ఇంటి దగ్గర ఒంటరిగా ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన బీరప్ప అనే వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆదివారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదుచేసినట్లు ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గట్టు, సెప్టెంబరు 30 : జోగుళాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలోని గొర్లఖాన్‌దొడ్డి శివారులో ఆదివారం రాత్రి ఎదురుదెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొనగా వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకున్నది. ఎస్ఐ మల్లేష్ తెలిపిన వివరాలు ఇలా.. కర్ణాటకలోని కురిడి గ్రామానికి చెందిన చిన్న (30) డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతని భార్యను చూడడానికి తాటికుంటకు వస్తుండగా ఆదివారం సాయంత్రం గొర్లఖాన్‌దొడ్డి సమీపంలో రెండు బైక్‌లు ఢీకొనడంతో గాయాల పాలయ్యాడు. అంబులెన్స్‌లో గద్వాల ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు కర్నూల్ తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. అజాగ్రత్తగా వాహనం నడిపి మృతికి కారణమైన తుమ్మిళ్లకి చెందిన మల్లికార్జున్‌పై బాపూరి తాయప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కాలువకు మరమ్మతు చేపట్టిన అధికారులు

వెల్దండ, సెప్టెంబరు 30 : డీ-82 కాలువకు పడిన గండికి సోమవారం ఇరిగేషన్ అధికారులు మరమ్మతు చేశారు. 'డీ-82 కాలువకు మరమ్మతు చేపట్టండి' శీర్షికన ఆంధ్రజ్యోతిలో ఆదివారం కథనం ప్రచురితమైంది. దీనిపై ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశానుసారం ఇరిగేషన్ డీఈ సమ్మన్న పర్యవేక్షణలో యంత్రాల సహాయంతో కాలువ గండిని పూడ్చారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గండి పూడ్చడంతో సాగునీరు అందుతుందని రైతులు తెలిపారు.

హోరాహోరీగా కబడ్డీ పోటీలు

- ఎస్‌జీఎఫ్ పోటీలను ప్రారంభించిన కార్యదర్శి జితేందర్

- అండర్ 14, 17లో తలబడిన జట్లు

ఉండవల్లి, సెప్టెంబరు 30: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రీడాస్ఫూర్తిని అలవరుకోవాలని ఎస్‌జీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. జితేందర్ అన్నారు. సోమవారం జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి అండర్ 14, 17 బాలురు విభాగంలో కబడ్డీ పోటీలను నిర్వహించారు. పోటీలను ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి, డీవైఎస్‌వో బీఎస్ ఆనంద్, జీహెచ్ఎం హేమలత, రాజోళి ఎంఈవో భగీరథరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించే విధంగా పాఠశాల స్థాయి ఆటల పోటీలను జిల్లాలోని ప్రతి మండలంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇలా చేయడం వలన గ్రామీణ ప్రాంతాలలో ఆటలపై విద్యార్థులకు ఆసక్తి పెంపొందించే అవకాశం ఉందన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన జట్లు జోనల్ స్థాయిలో ఆడాల్సి ఉంటుందన్నారు. జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణించాలని సూచించారు. విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


అండర్-14 విజేతకి బహుమతి అందజేస్తున్న ఎస్‌జీఎఫ్ కార్యదర్శి


అండర్-17 విభాగంలో విజేతగా నిలిచిన కేటీదొడ్డి మండలం జట్టు

విజేతలుగా గద్వాల, కేటీదొడ్డి జట్లు

అండర్ - 14, 17 బాలుర విభాగంలో జిల్లాలోని 12 మండలాల్లో రెండేసి జట్లతో 24 జట్లు పోటీలో పాల్గొన్నాయి. ఉదయం నుంచి సాగిన పోటీలో ఫైనల్‌లో అండర్-14 కేటీదొడ్డి, గద్వాల మండలం జట్లు తలపడగా విజేతగా గద్వాల, రన్నర్‌గా కేటీదొడ్డి నిలిచాయి. అండర్-17 విభాగం ఫైనల్‌లో కేటీదొడ్డి మొదటి స్థానంలో నిలవగా, ద్వితీయ స్థానం ధరూర్ జట్టు నిలిచింది. విజేతలకు షీల్డ్, సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో భరత్‌కుమార్, గోద జయన్న, చిన్న నాగేంద్రం, గోవిందు, జ్ఞానేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, పీడీ శైలజ, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇద్దరు అధ్యాపకులకు డాక్టరేట్

పాలమూరు యూనివర్సిటీ, సెప్టెంబరు 30: పాలమూరు యూనివర్సిటీలో ఎంఈడీ విభాగంలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న జయనాయక్‌కు డాక్టరేట్ దక్కింది. జయనాయక్ డాక్టరేట్‌గా ప్రకటిస్తూ అంబేద్కర్ యూనివర్సిటీ ప్రకటన సోమవారం విడుదల చేసింది. ఇక్కడే చదివి అధ్యాపకురాలిగా నియామకమై, డాక్టరేట్‌ను సాధించినందుకు పీయూ రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, నర్సింహులు, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు.

గణితశాస్త్ర విభాగంలో పీహెచ్‌డీ

అమ్రాబాద్ సెప్టెంబర్ 30: మండల పరిధిలోని కుమ్మరోనిపల్లికి చెందిన మోటమారి మధు గణిత శాస్త్ర విభాగంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. ప్రొఫెసర్ మధు గతంలో పదేళ్ల పాలమూరు యూనివర్సిటీలో గణిత విభాగ అధిపతిగా పనిచేశారు. ఈ సందర్భంగా పీయూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.


ప్రొఫెసర్ మధు

వాలీబాల్ అకాడమీకి ముందడుగు

- ఏడాది క్రితం ఎంపికలు పూర్తి

- ప్రభుత్వం మారడంతో ప్రారంభానికి బ్రేక్

- వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి..

- స్టేడియం చేరిన వంటసామగ్రి, బెడ్లు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 30: మహబూబ్‌నగర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) మైదానంలో వాలీబాల్ అకాడమీని రెండేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం మంజూరు చేసింది. అకాడమీలో ప్రవేశాల కోసం రాష్ట్రస్థాయి ఎంపిక కూడా మహబూబ్‌నగర్ స్టేడియం మైదానంలో నిర్వహించారు. వివిధ జిల్లాలకు చెందిన 20 మంది బాలురు, 12 మంది బాలికలను ఎంపిక చేశారు. అకాడమీలో చేరేందుకు తమకు పిలుపువస్తుందని వారంతా కొన్ని నెలలుగా ఎదురుచూస్తున్నారు. ఏడాది దాటినా అకాడమీ ప్రారంభం కాలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడింది. ఇటీవలే ఇండోర్‌స్టేడియంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి వాలీబాల్ అకాడమీ ప్రారంభించేందుకు హామీ ఇచ్చారు. ఈ అకాడమీ ప్రారంభోత్సవానికి జిల్లా శాఖ ప్రత్యేక దృష్టి సారించింది.


మైదానంలో సాధన చేస్తున్న క్రీడాకారులు

వంట సామగ్రి, బెడ్లు సిద్ధం

వాలీబాల్ అకాడమీకి అవసరమైన మౌలిక వసతుల కోసం గతేడాది చివరల్లో డీఎస్ఏ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్)కు ప్రతిపాదనలు పంపించింది. ఆ మేరకు రూ.3.70లక్షల విలువైన వంట సామగ్రి స్టేడియానికి చేరింది. రూ. 3లక్షల పైచిలుకు నిధులతో 40 ఇనుప మంచాలు వచ్చాయి. వాటిపై వేసేందుకు పరుపులు, బ్లాంకెట్ తదితరాలు రావాల్సి ఉంది. డైనింగ్ టేబుళ్లు రావాల్సి ఉంది. భోజనాలకు సంబంధించిన కాంట్రాక్టు ఇచ్చేందుకు ప్రక్రియ పట్టాలెక్కాల్సి ఉంది. పిల్లలకు మెనూ ప్రకారం ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి అందించే పౌష్టికాహారం తదితరాలకు గుత్తేదారు కోసం జిల్లాలో అన్వేషిస్తున్నట్లు సమాచారం. బాల, బాలికలకు ప్రత్యేక కోచ్‌లను నియమించాల్సి ఉంది. ఈ ప్రక్రియను ఈ విద్యా సంవత్సరంలో చేపడితే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందనుకున్నా సాధ్యం కాలేదు. ఇప్పటికే విద్యా సంవత్సరం ముగిసింది.


వసతి కోసం సిద్ధం చేసిన గదులు

రూ.19లక్షలతో వసతులు..

అకాడమీ ఏర్పాటుకు ప్రభుత్వం రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాట్స్) ద్వారా రూ.19లక్షల వరకు నిధులు విడుదల చేసింది. వాటితో మైదానంలో రెండు వాలీబాల్ కోర్టులు సిద్ధం చేశారు. ప్లే ఫీల్డ్ గోడలకు చిత్రాలు కూడా వేశారు. క్రీడాకారులకు వసతి కల్పించేందుకు ఈతకొలను పైఅంతస్తులోని గదులకు మరమ్మతు చేశారు. బండలు వేసి పెయింటింగ్ వేసి రూంలను సిద్ధం చేశారు.

త్వరలో ప్రారంభోత్సవానికి చర్యలు..



వాలీబాల్ అకాడమీ త్వరలో ప్రారంభించేందుకు శాట్స్ దృష్టికి తీసుకెళ్లాం. ఇక్కడ అకాడమీ ఏర్పాటుకు అవసరమైన పనులు పూర్తయ్యాయి. ఇంకా మిగిలిన సదుపాయాలు కల్పిస్తే ఎంపికైన క్రీడాకారులతో అకాడమీ ప్రారంభిస్తాం. ఇద్దరు కోచ్‌లు, ఇతర సదుపాయాలు కల్పించాల్సి ఉంది. గతంలో ఎంపికైన వారితో పాటు, మరోసారి కొత్త వారికి అవకాశం కల్పించి ఎంపికలు చేపడతాం.

-ఎస్.శ్రీనివాస్, డీవైఎస్‌వో, మహబూబ్‌నగర్

ఓపెన్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

నారాయణపేట టౌన్, సెప్టెంబరు 30 : ఓపెన్ ఇంటర్, ఎస్‌ఎస్‌సీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో విద్యాశాఖ సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించి, మాట్లాడారు. ఓపెన్ ఇంటర్, ఎస్‌ఎస్‌సీ పరీక్షలకు జిల్లాలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పదో తరగతి పరీక్షల నిర్వహణకు గ్రౌండ్ ఉన్నత పాఠశాల, ఇంటర్‌కు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘనీ, సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన బాల బాలికలు

మక్తల్, సెప్టెంబరు 30 : ఈనెల 29న మక్తల్ మినీ స్టేడియంలో జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు, విశ్రాంత పీఈటీ బి.గోపాలం తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ పోటీలకు జిల్లా జట్లను ఎంపిక చేసి పంపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం రాష్ట్ర స్థాయికి ఎంపికైన వారిని మెడల్స్‌తో సన్మానించారు. జిల్లా బాలికల జట్టు నుంచి అర్చన, వైశాలి, కావ్య, నవిత, భూమిక, వైశాలి, మనీష, కౌసల్య, ఐశ్వర్య, అఖిల, కవిత, శిరీష, అశ్వినీ, లింగమ్మ ఎంపికయ్యారు. బాలుర జట్టు నుంచి దుర్గ, జయధి, రాకేష్, ప్రశాంత్, నిఖిల్, అజయ్, నవదీప్, అరవింద్, జగదీశ్వర్, రఘు, భగవాన్ ఎంపికైనట్లు తెలిపారు. అక్టోబరు మూడు నుంచి ఆరవ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా నారాయణపేటలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్రస్థాయిలో పాల్గొనే బాలబాలికలు ఆధార్ కార్డు, బోనాఫైడ్‌తో రావాలన్నారు. బాలుర జట్టుకు కోచ్‌గా రమేష్‌కుమార్, బాలికల జట్టుకు మేనేజర్‌గా శ్రీలత వ్యవహరిస్తారని తెలిపారు.

విజయవంతమైన యోగా శిక్షణ



యోగా శిక్షణ శిబిరంలో ఆసనాలు వేయిస్తున్న అల్లూరి శ్రీనివాస్ చౌదరి

నారాయణపేట, సెప్టెంబరు 30 : నారాయణపేట సిటిజన్ క్లబ్‌లో సోమవారం పతాంజలి యోగా సమితి సహకారంతో నిర్వహించిన యోగా శిక్షణ శిబిరం, ఉచిత హోమియో వైద్య శిబిరం విజయవంతమైంది. విశ్వ మానవత సేవా సంస్థ వ్యవస్థాపకుడు అల్లూరి శ్రీనివాస్ చౌదరి ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలు, ప్రాణాపాయమాలు, యోగా క్రియలు, ఆసనాల నిర్వహణపై అవగాహన కల్పించారు. అదే విధంగా హోమియోపతి వైద్యులు శైలేంద్ర కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేష్, సురేష్, బాలప్ప, రాజేంద్ర లాహోటి, బాలవీర్, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

గొర్రెల స్కీం డీడీల డబ్బులు వాపస్



ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతున్న కురువ సంఘం నాయకులు

మక్తల్, సెప్టెంబరు 30 : బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో డీడీలు చెల్లించిన 295 మంది లబ్ధిదారులకు రూ.1.29 కోట్లు తిరిగి వారివారి ఖాతాల్లో జమ చేయడం పట్ల కురువ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. డీడీల డబ్బులు వాపస్ ఇప్పించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు టి.నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 295 మంది గొర్రెల పెంపకం దారులు డీడీలు చెల్లించారన్నారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చొరవ తీసుకొని డీడీల డబ్బులను వారివారి ఖాతాల్లో జమ చేయించారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాదాసి కురువ సంఘం తాలూకా గౌరవ అధ్యక్షుడు ముస్లాయిపల్లి రాజు, అధ్యక్షుడు శరణప్ప, లింగప్ప, గజ్జలప్ప, అంజప్ప, రమేష్, నర్సింహా పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలి



సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న నాయకులు

నారాయణపేట, సెప్టెంబరు 30 : సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం నారాయణపేట శీల గార్డెన్‌లో సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సును సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగండ్ల వెంకటేష్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. సమాచార చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరు సమాచారం పొందే హక్కు ఉందన్నారు. సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం దరఖాస్తు చేసుకొంటే 30 రోజుల్లో ఇవ్వాల్సిన సమాచారాన్ని నెలలు గడిచినా ఇవ్వకపోతే సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్‌కు కూడా సమాచారం ఇవ్వడం లేదని, రెండో అప్పీల్ చేస్తే స్టేట్ ఆఫీస్‌లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదన్నారు. బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిషి, ఆంజనేయులు, చంటి, స్రవంతి, వెంకటేష్, కుర్మయ్య చిన్నయ్య, చంద్రశేఖర్, గణేష్, గోపాల్, మోహన్‌గౌడ్, కృష్ణ, వెంకటన్న, రవినాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలి

నారాయణపేట, సెప్టెంబరు 30 : విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి జీవితంలో తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఎస్‌ఐ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నారాయణపేట శ్రీసాయి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ విద్యార్థులు యుక్త వయస్సులో ఆకర్షణకు గురై ప్రేమ, వ్యామోహం అంటూ చదువులకు దూరం కారాదన్నారు. ఈ వయస్సులోనే చదువుకొని తమ లక్ష్యం అధిగమించక పోతే జీవితాంతం బాధపడాల్సి వస్తోందన్నారు. కాలేజీల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు దూరంగా ఉండాలన్నారు. సెల్‌ఫోన్‌లను దూరంగా ఉండాలని, అనవసరంగా రీల్స్ చూస్తూ సమయాన్ని వృథా చేసుకోరాదని, డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ గాయత్రి, ప్రిన్సిపాల్ రామకృష్ణ, సీపీలు గోపాల్, రజిత, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

యువజనోత్సవాల్లో విద్యార్థుల ప్రతిభ

దామరగిద్ద, సెప్టెంబరు 30 : జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం జిల్లా స్థాయి యువజనోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సైన్స్ మేళాలో దామరగిద్ద జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ప్రదర్శించిన ఆటో మేటిక్ స్టాప్ గేర్ ఓవర్ ఫ్లో ఎట్ ప్రాజెక్ట్ జిల్లా స్థానంలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ ప్రాజెక్టు జనవరిలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి యువజనోత్సవాల్లో పాల్గొంటారని సైన్స్ ఉపాధ్యాయుడు అమృత్, తిప్పణ్ణ, సక్సేనా, శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.

డీఎస్సీ అభ్యర్థుల్లో ఆనందం

- పేట జిల్లాలో 279 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీల భర్తీకి చర్యలు
- నేటి నుంచి 1:3 ప్రకారం ఉత్తీర్ణులైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన



పరిమాళాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

నారాయణపేట, సెప్టెంబరు 30 : సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం డీఎస్సీ-2024 ఫలితాలను విడుదల చేయడంతో ఉత్తీర్ణులైన విద్యార్థుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. నారాయణపేట జిల్లా వ్యాప్తంగా 279 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఉండటంతో మంగళవారం నుంచి 1:3 ప్రకారం ఉత్తీర్ణులైన అభ్యర్థుల సర్టిఫి కెట్ల పరిశీలనలకు డీఈవో అబ్దుల్ ఘనీ నేతృత్వంలో విద్యాశాఖ అధికారులు శ్రీకారం చుట్టారు. డీఈవో నారాయణపేట వెబ్‌సైట్‌లో 1:3 ప్రకారం ఎంపికైన అభ్యర్థుల జాబితా ఉంచారు. జిల్లాలో మంగళవారం నుంచి ఈ నెల 5వ తేదీ వరకు బాలుర ఎస్సీ హాస్టల్‌లో అన్ని మీడియం స్కూల్ అసిస్టెంట్లు, ల్యాంగ్వేజ్ పండిట్స్‌కు, ఈనెల 2 నుంచి 5 వరకు బాలుర ఎస్సీ హాస్టల్‌లో సెకండరీ గ్రేడ్ టీచర్లకు అన్ని మీడియం పీఈటీలకు జరిగే సర్టిఫికెట్లు పరిశీలనకు ఒరిజినల్‌తో పాటు జిరాక్స్ గెజిటెడ్ అసిస్ట్‌తో హాజరుకావాలని డీఈవో అబ్దుల్ ఘనీ కోరారు. జూలై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో డీఎస్సీ పరీక్షలు రాశారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తీవ్ర జాప్యం అనంతరం పరీక్ష జరగడంతో అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకొని పరీక్షలు రాయడం.. ఖాళీలు తక్కువగా ఉండటంతో పోటీ తీవ్రమైంది. జిల్లాలో 279 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఉండడంతో 1:3 ప్రకారం ఉత్తీర్ణులైన అభ్యర్థుల సర్టిఫెకెట్లు పరిశీలించనున్నారు. 279 ఖాళీల్లో ఓసీ క్యాటగిరి 97 పోస్టులు, ఎస్సీ క్యాటగిరి 47 పోస్టులు, ఎస్టీ క్యాటగిరి 22 పోస్టులు, బీసీ-ఏ క్యాటగిరి 29 పోస్టులు, బీసీ-బీ క్యాటగిరివి 19 పోస్టులు, బీసీ-సీ క్యాటగిరి 5 పోస్టులు, బీసీ-డీ 11 పోస్టులు, బీసీ-ఈ 5 పోస్టులు, దివ్యాంగులు 5 పోస్టులు, ఈడబ్ల్యూఎస్‌వీ 18 పోస్టులు, స్పోర్ట్స్ 2, ఎక్స్‌సర్వీస్ 6 పోస్టులు ఖాళీలను భర్తీ చేయను న్నారు. త్వరలో జరిగే ఉపాధ్యాయుల భర్తీలో విద్యార్థులకు విద్యా బోధన కష్టాలు తీరనున్నాయి.

దోషులను కఠినంగా శిక్షించాలి

- పేటలో వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ర్యాలీ.. కలెక్టర్‌కు వినతి



కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతిపత్రం ఇస్తున్న వీహెచ్‌పీ నాయకులు



మక్తల్ వివేకానంద చౌరస్తాలో వీహెచ్‌పీ నాయకుల నిరసన

నారాయణపేట టౌన్, సెప్టెంబరు 30 : తిరుమల లడ్డూ కల్తీకి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని వీహెచ్‌పీ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగడాకుల బాలస్వామి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్, అయ్యప్ప స్వామి భక్తులు, వినాయక నవరాత్రి కమిటీ సభ్యులతో కలిసి శక్తిపీఠం నుంచి వేంకటేశ్వరస్వామి నామస్మరణ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేవాదాయ శాఖను రద్దు చేసి హైందవ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. హిందూ ఆలయాల్లో అన్య మతస్తులను ఉద్యోగంలో నుంచి తొలగించాలన్నారు. దేవాదాయ శాఖ పరిధిలోని దుకాణాలను హిందువులకే కేటాయించాలన్నారు. ర్యాలీలో శాంతానంద్ పురోహిత్, శివానంద్ పురోహిత్, శివస్వామి, నర్సింహులు, క్యాతన్ రఘునాథ్, రాంబాబు, మేల్గిరి కాంబ్లే, మదన్ మోహన్‌రెడ్డి, శ్రవణ్, ఓంప్రకాష్, చెన్నారెడ్డి, గోపా ల్‌యాదవ్, రాము, శ్రీనివాస్, పళ్ల రఘు, నరేష్, చరణ్‌రెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

తిరుమల లడ్డూ కల్తీపై నిరసన

మక్తల్ : తిరుమల తిరుపతి దేవస్థానంలో కల్తీ లడ్డూ వ్యవహారంపై వీహెచ్‌పీ పిలుపు మేరకు సోమవారం పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ నాయకులు రఘుప్రసన్న భట్, రాం మాధవ్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో కొన్నేళ్ల నుంచి లడ్డూలో జంతువుల కొవ్వు పదార్థాలు కలిపి విక్రయించి ఆలయ పవిత్రను దెబ్బతీశారన్నారు. ఇలాంటి సంఘటనకు పాల్పడిన వ్యక్తులు, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ సతీష్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు సత్యనారాయణగౌడ్, మల్లికార్జున్, భీమయ్య, శ్రీనివాసులు, మల్లికార్జున్, అభిలాష్, సత్యారెడ్డి, పూల శ్రీనివాసులు, పీకే నరసింహ, పసుల భీమేష్, శరణప్ప పాల్గొన్నారు.

ఫిర్యాదులు పరిష్కరించాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట, సెప్టెంబరు 30 : ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. సోమవారం నారాయణపేటలోని ఎస్పీ కార్యాలయంలో ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఎనిమిది మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో ఎస్పీ మాట్లాడి తక్షణ చర్యలు తీసుకొని న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. బాధితులు మధ్య వర్తులతో రాకుండా నేరుగా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి న్యాయం పొందాలన్నారు. రెండు ఫిర్యాదులు కుటుంబ గొడవలకు సంబంధించి రాగా, ఒకటి మిస్సింగ్, ఆరు ఫిర్యాదులు భూములకు సంబంధించి వచ్చాయి.

- నారాయణపేట టౌన్ : ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వ హించిన ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 35 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి

నారాయణపేట టౌన్, సెప్టెంబరు 30 : ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం సింగారం స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంలో వరి కొనుగోలు అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి, రైతాంగానికి లబ్ధి చేకూర్చాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో గైడ్‌లైన్స్‌ను అందరూ అమలు చేయాలన్నారు. కొనుగోలు సమయంలో సన్న రకం, దొడ్డు రకం వడ్లను వేర్వేరుగా రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అక్టోబరు ఒకటి నుంచి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. కొనుగోళ్లకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వొ ద్దన్నారు. ఎప్పుడు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసినా నిబంధనల అమలు కనిపిం చాలన్నారు. జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు సూచించారు. ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ.2,320, సాధారణ రకానికి రూ.2,300 మద్దతు ధర చెల్లిస్తోందన్నారు. అధికారులు జాన్ సుధాకర్, దేవదాస్, నల్లపు లింగయ్య, మేఘాగాంధీ, మొగులప్ప పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన



పౌర హక్కులపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నారాయణపేట/మక్తల్ రూరల్/మాగనూరు, సెప్టెంబరు 30 : ప్రతీ నెల చివరి తేదీన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్‌డే)లో భాగంగా సోమవారం మక్తల్ మండలం మాద్వార్ గ్రామంలో, మాగనూరు మండల కేంద్రంలో పోలీసు, రెవెన్యూ అధికారులు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. మాద్వార్ గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద నిర్వహించిన సదస్సులో ఎస్‌ఐ భాగ్యలక్ష్మిరెడ్డి, ఆర్‌ఐ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాల క్రితం కుల వివక్ష ఉండేదని, ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాల్లో ఉన్న అసమానతలను, అంటరానితనాన్ని, కుల వివక్షను నిర్మూలించేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. కుల నిర్మూలనకు ఎస్సీ, ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్, రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో గ్రామాల్లో పౌర హక్కుల రక్షణ దినోత్సవం నిర్వహిస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం 1989ఈ చట్టం యొక్క విశిష్టత, వినియోగించే విధానం గురించి పోక్సో చట్టం, పౌర హక్కుల రక్షణ చట్టాలను అమలు చేసే విధానం, కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికీ చైతన్యం ఉంటుందన్నారు. కులం పేరుతో ఎవరైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కుల మతాల్లో తేడా లేకుండా అందరు కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలని తెలిపారు. మాగనూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్‌ఐ శ్రీశైలం, పంచాయితీ కార్యదర్శి తిమ్మప్ప, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, వాకిటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

మక్తల్‌కు గడ్డుకాలమే..

- పేట - కొడంగల్ ఎత్తిపోతలకు భూత్పూర్ రిజర్వాయర్ నీళ్లు తరలించొద్దు
- విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు



విలేకరుల సమావేశంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

నర్వ, సెప్టెంబరు 30 : నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతలకు మక్తల్ మండలం భూత్‌పూర్ రిజర్వాయర్ నుంచి నీళ్ల మళ్లించుకోవడం అంటే.. మక్తల్‌కు గడ్డుకాలమే అని నర్వ పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకుడు దండు అయ్యప్ప స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జీవో నెం.14 ద్వారా మక్తల్ మండలం భూత్పూర్ రిజర్వాయర్ నుంచి నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకానికి నీళ్లు తీసుకెళ్లాలన్నా ప్రభుత్వ ఆలోచనను వెంటనే రద్దు చేసుకోవాలన్నారు. 1.3 టీఎంసీల సామర్థ్యం ఉన్నటువంటి భూత్పూర్ రిజర్వాయర్ కింద ఉన్న 10 వేల ఆయకట్టుకు ఇప్పటికే నీళ్ల నీల్లు సరిపోవడం లేదని, నారా యణపేట - కొడంగల్ నియోజకవర్గాల్లో మొత్తం 90వేల ఎకరాల భూములకు 1.3 టీఎంసీల నీటిని ఎలా తోడేస్తారని ప్రశ్నించారు. అలా కాకుండా నేరుగా జూరాల బ్యాక్ వాటర్‌ను తీసుకెళ్లే అవకాశం ఉందన్నారు. అప్పట్లో కేసీఆర్ ప్రవేశపెట్టిన 69 జీవోను ఇంప్లిమెంట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, నాయకులు దండు అయ్యప్ప, డాక్టర్ శంకర్, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేష్, శ్రీనివాసులు, శంకర్ పాల్గొన్నారు.

నేడు పేటలో బతుకమ్మ సంబురాలు

నారాయణపేట, సెప్టెంబరు 30 : నారాయణపేట చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ సలీం తెలిపారు. ఈ సంబురాల్లో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి పాల్గొంటారని, ప్రజాప్రతినిదులు, మహిళలు పాల్గొనాలని కోరారు.

ముఖ్యమంత్రిని కలిసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



సీఎం రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న విజయ్‌కుమార్

కోస్గి, సెప్టెంబరు 30 : నారాయణపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియమితులైన విజయ్‌కుమార్ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి పెద్దల సహకారంతో కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, నాయకులు నాగులపల్లి నరేందర్, అన్న కిష్టప్ప, హరి, భీంరెడ్డి, మహిపాల్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, బాబునాయక్, మాస్టర్ శ్రీనివాస్, ఇద్రీస్, బాల్‌రాజ్, తుడుం శ్రీనివాస్, రాస్నం బాల్‌రాజ్, సలీం ఉన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మద్దూర్, సెప్టెంబరు 30 : మండలంలోని దంగాన్‌పూర్ గ్రామానికి చెందిన మధుగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మద్దూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002-03 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా తోటి మిత్రుడి కుటుంబానికి రూ.28,101 ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్‌లో ఎలాంటి ఆపద వచ్చినా ఆదుకుంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

నారాయణపేట, సెప్టెంబరు 30 : జిల్లాలోని రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఏలేరి శరణప్ప వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టిన విధంగా గౌరవ వేతనం ప్రకటించి, క్వింటాలు బియ్యానికి రూ.300 కమీషన్ ఇవ్వాలన్నారు. ఎంఎల్‌సీ పాయింట్‌లలో ఎలక్ట్రానిక్ వే బిడ్జిలు ఏర్పాటు చేయాలని, సరకుల దిగుమతి హమాలీ ప్రభుత్వమే భరించాలని, రూ.పది లక్షల ఇన్సూరెన్స్ అమలు చేసి, హెల్త్ కార్డులు అందించాలని, ఒక శాతం తరుగు ఇవ్వాలని, ప్రభుత్వ స్థలంలో రేషన్ దుకాణం నిర్వహణకు వసతి సమకూర్చాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిని అందించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు అశోక్, రవి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఖోఖో సబ్ జూనియర్ పోటీలకు విద్యార్థిని ఎంపిక



వై.శశిరేఖ

మక్తల్, సెప్టెంబరు 30 : మండలంలోని జిల్లా పరిషత్ కర్ని ఉన్నత పాఠశాలకు చెందిన వై.శశిరేఖ జాతీయ స్థాయి ఖోఖో సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైనట్లు పీడీ రూప, ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తరఫున హైదరాబాద్ మౌలాలీలో జరిగిన పోటీల్లో అసమాన ప్రతిభ కనబర్చి జాతీయ సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అలాగే జాతీయ జట్టుకు టెక్నికల్ ఆఫీసర్‌గా దీప ఎన్నికైనట్లు తెలిపారు. శశిరేఖ ఎంపికపై రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవరెడ్డి, కార్యదర్శులు కృష్ణమూర్తి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, విశ్రాంత పీఈటీ గోపాలం హర్షం వ్యక్తం చేశారు.

ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న కాంగ్రెస్

మాగనూరు, సెప్టెంబరు 30 : కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద మహాలక్ష్మీ పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందన్నారు. మాజీ సర్పంచ్ రాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాకిటి శ్రీనివాసులు, ఏపీఎం వనితా కుమారి, పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప, ఉజ్జెల్లి కృష్ణయ్య, చక్రపాణి రెడ్డి, ఆనంద్, వేణుగోపాల్, గడ్డం నరేష్ పాల్గొన్నారు.

ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి

ఊట్కూర్, సెప్టెంబరు 30 : విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని ఆంగ్ల ఉపాధ్యాయుడు గోపాల్ అన్నారు. మండలంలోని బిజ్వార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లభాష పదాలపై పట్టు సాధించే లక్ష్యంతో సోమవారం స్పెల్‌బీ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని ఆరవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఆంగ్లభాషకు సంబంధించి పాఠ్యపుస్తకాల్లోని పదాలను నేర్చుకునేలా 17 గ్రూప్‌లుగా విద్యార్థులను విభజించారు. అందులో ఎక్కువ పదాలకు సరైన సమాధానాలు చెప్పిన వారికి విజేతలుగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మహేష్‌కుమార్, ఉపాధ్యాయులు కిషోర్‌కుమార్, రమేష్, నాగరాజు, గజలప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ఊట్కూర్, సెప్టెంబరు 30 : కాంగ్రెస్ పార్టీ నిరహించిన వరంగల్ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండలంలోని పెద్దజట్రం గ్రామంలో బీకేఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన చలో కామారెడ్డికి రైతులు తరలిరావాలని కోరారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నిరసన తెలుపుతూ కరపత్రాలు ప్రదర్శించారు. గ్రామ అధ్యక్షుడు నీరటి అంజప్ప, నాయకులు సుదర్శన్, కొండప్ప, హన్మంతు, వెంకటప్ప పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలివెళ్లిన పీడీఎస్‌యూ నాయకులు

ఊట్కూర్, సెప్టెంబరు 30 : పీడీఎస్‌యూ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా కళాశాలలో గల ఠాగూర్ ఆడిటోరియంలో జరుగుతున్న స్వర్ణోత్సవ సభకు మండలంలోని బిజ్వార్, పెద్దపొర్ల, అవుసులోన్‌పల్లి, కొత్తపల్లి గ్రామాల నుంచి పీడీఎస్‌యూ నాయకులు తరలివెళ్లారు. జిల్లా కార్యదర్శి అజయ్, చంద్రశేఖర్, రఘు, అనిల్, గోవర్ధన్ ఉన్నారు.

ఏచూరీ మృతి తీరని లోటు

మక్తల్, సెప్టెంబరు 30 : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ మృతి దేశానికి, సీపీఎం పార్టీకి తీరని లోటు అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి టి.సాగర్ అన్నారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను నిశితంగా పరిశీలన చేసి తగిన పరిష్కారం చూపేవారన్నారు. సిద్ధాంతంపై పట్టు ఉన్న నేత, బహుభాష కోవిదుడు ఏచూరీ అన్నారు. ఆయన మరణం అనంతరం తన భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. అంతకుముందు ఏచూరీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సీపీఎం నాయకులు ఆంజనేయులు, బలరాం, భరత్ కుమార్, కాశప్ప, మహేష్‌కుమార్ గౌడ్, వెంకటయ్య, నరహరి, బాలప్ప, శివకుమార్, బాలు, నర్సింహా పాల్గొన్నారు.